అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 16 నవంబర్ 2023 పేజీలు : 04


# ఎమ్మెల్యేగా దీపికను గెలిపించండి

❖ డిప్యూటి సిఎం ❖ మేధావుల సదస్సులో సమస్యల ఏకరువు



మీడియాతో ఉపముఖ్యమంత్రి



సదస్సులో మాట్లాడుతున్న బైసాని రాంప్రసాద్

**హిందూపురం, నవంబర్ 15 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థి దీపికావేణును గెలిపించి అసెంబ్లీకి పంపాలని డిప్యూటి సిఎం అంజాద్‌బాష పిలుపు నిచ్చారు. బుధవారం శ్రీసత్యసాయి జిల్లా హిందూ పురంలో వైసిపి ఆధ్వర్యంలో మేధావుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం మాట్లాడుతూ హిందూపురంలో తెలుగుదేశం పార్టీకి చరమగీతం పాడాలని సూచించారు. వై నాట్ 175 అనే నినాదాన్ని ఇక్కడి గెలుపుతోనే ప్రారంభించాలని ప్రజలను కోరారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సామాజిక వర్గాల కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదరణ పథకంతో కులవృత్తులకు పనిముట్లు ఇచ్చి వారిని ఆ వృత్తులకే పరిమితం చేశారని విమర్శించారు. ఇందుకు విరుద్ధంగా అణగారిన వర్గాలు కూడా అత్యున్నత స్థాయికి చేరేలా సిఎం జగనన్న ఉన్నత పదవులు, సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ఐదుగురు ఉప ముఖ్యమంత్రులను నియమించితే రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ముస్లిం అయిన తనకు ఈ పదవి లభించిందన్నారు. సమావేశంలో మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మేధావుల సదస్సులో వచ్చిన సమస్యలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుంటుందని హామి ఇచ్చారు. పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సత్యసాయి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బైసాని రాంప్రసాద్ మాట్లాడుతూ హిందూపురంలో రెవెన్యూ డివిజన్ కేంద్రం చేయాలని కోరారు. రాష్ట్రంలోనే పేరొందిన మార్కెట్‌యార్డుపై ప్రత్యక్షంగా పరోక్షంగా 10 వేల మంది ఆధారపడ్డారని దీనిని అభివృద్ధి చేయాలని సూచించారు. రాయలసీమలో పేరొందిన ఎస్‌డిజిఎస్ కళాశాల ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటిలో గ్రాడ్యుయేట్లు చేసిందని వివరించారు. సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి మాట్లాడుతూ స్థానికంగా వున్న అదనపు జిల్లా కోర్టును పూర్తిస్థాయి జిల్లా కోర్టుగా చేయాలని కోరారు. తాను స్వతహాగా వైసిపి కార్యకర్త అని హిందూపురంలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలవాలంటే నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. జామయా మసీద్ కమిటీ ముతవల్లి నూరుల్లాఖాన్ మాట్లాడుతూ గత టిడిపి హయాంలో 2.50 కోట్ల నిధులు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లామని ఆ నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ధనాపురం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పట్టు రైతులకు బకాయి వున్న ఇన్సెంటివ్ 80 కోట్లు విడుదల చేయాలని విన్నవించారు. పట్టు రీలర్లకు బకాయి వున్న ఇన్సెంటివ్ మొత్తం 3.78 కోట్లు మంజూరు చేస్తానని మంత్రి హామి ఇచ్చినప్పటికి ఇంకా రాలేదని చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వేదికపై కాకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్యాలరీలో కూర్చుని పరిశీలన చేశారు. కార్యక్రమంలో పార్టీ జిలా అధ్యక్షులు శంకర్‌నారాయణ, ఎంపి మాధవ్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కర్నూల్ మాజీ ఎంపి బుట్టా రేణుక, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, న్యాయవాదులు, ముతవల్లిలు, డాక్టర్లు, రైతులు, మండి మర్చంట్ అసోసియేషన్, విద్యా సంస్థల ప్రతినిధులు, ఆర్యవైశ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతికి మళ్లీ సిఎం జగనన్న కావాలి

❖ హిందూపురంలో బాలకృష్ణను చిత్తుగా ఓడించండి

❖ సామాజిక బస్సుయాత్రలో నేతలు

❖ యాత్ర సక్సెస్‌తో పార్టీలో కొత్త జోష్



బస్సుయాత్రలో అభివాదం చేస్తున్న నేతలు



బహిరంగసభలో ప్రసంగిస్తున్న డిప్యూటి సిఎం అంజాద్‌బాష



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

**హిందూపురం, నవంబర్ 15 ప్రభాతవార్త**

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని మరోసారి మనమంతా జగనన్నను సిఎం చేయాలని వైసిపి మంత్రులు, ముఖ్యనేతలు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రెండవ విడత సామాజిక సాధికారత బస్సుయాత్ర ప్రారంభమైన సందర్భంగా రాయలసీమ ప్రాంతం సత్యసాయి జిల్లా హిందూపురంలో బుధవారం బస్సుయాత్ర పెద్దఎత్తున చేపట్టారు. నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్ కురుబ దీపిక, ఆమె భర్త వైసిపి నేత వేణురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ కేడర్‌లో కొత్త జోష్ నింపింది. నియోజకవర్గంలోని లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం రూరల్, పట్టణ ప్రాంతం నుండి బైక్ ర్యాలీలు చేపట్టారు. ప్రధాన రహదారులు వీధులన్నీ కూడా వైసిపి జెండాలు, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన బస్సు యాత్ర ప్రధాన రహదారిలో కొనసాగి అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకుంది. రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డిప్యూటి సిఎం అంజాద్‌బాష, స్త్రీ శిశు సంక్షేమశాఖమంత్రి ఉషాశ్రీచరణ్, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, కర్నూల్ మాజీఎంపి బుట్టారేణుక, జిల్లాఅధ్యక్షులు శంకర్ నారాయణ, ఎంపిమాధవ్, మడకశిర ఎమ్మెల్యే తిప్పే స్వామి, తదితరులు ప్రసంగించారు. నాయకులు మాట్లాడుతూ హిందూపురంలో తెలుగుదేశం పార్టీని బాలకృష్ణను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఏడాదికి ఒకమారు కూడా తన నియోజకవర్గానికి రాని ఎమ్మెల్యే ఇతను అని ఎద్దేవా చేశారు. 9నెలల తన ఎమ్మెల్యే పదవి కాలంలో ఎన్ని మార్లు అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడాడని నిలదీశారు. పార్టీ స్థానిక ఇన్‌చార్జ్ దీపికవేణు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే బాలయ్య తన బావ స్కిల్ స్కామ్ కేసులో జైలులోవేస్తే అసెంబ్లీకివెళ్లి తొడలుకొట్టారని విమర్శించారు. ఏపిలో హిందూపురంలో తాము గెలిచి చూపిస్తామని ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం మీసాలు తిప్పి ఆవేశంగా సవాల్ చేశారు. రాష్ట్రంలో జగన్ పాలనతోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ స్కీం కింద లబ్ధిదారులకు నేరుగా లక్షల కోట్ల రూపాయలు జమచేశామని వివరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి మంగమ్మ, పుట్టపర్తి, కదిరి ఎమ్మెల్యేలు శ్రీధర్‌రెడ్డి, సిద్దారెడ్డి, వివిధ కార్పోరేషన్ చైర్మన్లు పోగాకు రామచంద్ర, నళిని, నదీమ్, మీసాలరంగయ్య, ఏడిసిసిచైర్మన్‌లిఖిత, మధుమతి రెడ్డి, చల్లాపల్లిబాబురెడ్డి, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తం రెడ్డి, డిసి ఆనంద్‌బాబు, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, శ్రీరామరెడ్డి, స్థానిక మున్సిపల్‌చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, శివకుమార్, ఆర్‌కె ఖలీల్, పట్టణ అధ్యక్షులు సాదిక్, నరేష్, రూరల్ కన్వీనర్ రాము, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపికవేణు



సభకు హాజరైన జనసందోహం

# జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి

❖ వజ్రకరూరులో నిర్వహించి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్ బి.గౌతమి

❖ సమస్యలను చెప్పుకోవడానికి పెద్దఎత్తున తరలివచ్చిన వివిధ గ్రామాల ప్రజలు



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బి.గౌతమి



సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలు

**ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త**

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బి.గౌతమి సూచించారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని జనార్ధన వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ గుంతకల్లు ఆర్డీఓ వి.శ్రీనివాసులురెడ్డి, డీఆర్‌డీఏ పీడీఓ నరసింహారెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి.గౌతమి మాట్లాడుతూ సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ వారి జీవితాలలో వెలుగు నింపడమే లక్ష్యంగా మండలస్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లో మండలస్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు ఎలాంటి ఆలస్యం లేకుండా మండలస్థాయిలోనే పరిష్కారం చూపాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ లేకుండా నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ అశోక్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ, డీఎస్ఓ శోభారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హసాన్‌బాషా, డీపీఓ ప్రభాకర్‌రావు, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, హార్టికల్చర్ డీఈ రఘునాథరెడ్డి, ఏపీఎంఐసీ పీడీ ఫిరోజ్‌ఖాన్, మిగతా 4 లో...

# కాలవ.. నోటి దురుసు తగ్గించుకో - ప్రభుత్వ విప్ కాపు

**రాయదుర్గం టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త:**

కాలవ గత హయాంలో జరిగిన అక్రమాలు అనేకంగా ఉన్నాయని ప్రస్తుత పాలనలో ప్రజలకు ఉత్తమ పరిపాలన అందిస్తున్న జగన్ పై నోటి దురుసు తగ్గించుకొని మాట్లాడితే బాగుంటుందని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అర్‌అండ్‌బి అతిది గృహంలో బుధవారం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి నాయకులు దర్గాహోన్నూరుకు చెందిన ప్రజా నాయకుడైఉండి మద్యం సేవించి రోడ్డు ప్రక్కన దొర్లతున్న విషయం ప్రజలందరికి తెలుసని ఆయన గుర్తుచేశారు. టిడిపి నాయకులు పట్టపగలే అనేక దౌర్జన్యాలకు పాల్పడటం ప్రజలకు తెలియదా అని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రజలకు సేవచేసి గుర్తింపు తెచ్చుకుంటే బాగుంటుందని ఆయన హితువు ఫలికారు. గడపగడప కార్యక్రమంలో వైసీపీ నాయకులకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని దానిని చూసి ఓర్వలలేక టిడిపి నాయకులు మా పై బురదచల్లడం మానుకోవాలని లేకపోతే రాబోవు ఎన్నికల్లో మరోసారి వైసీపీ ప్రభుత్వానికి బ్రహ్మారథం పడుతున్నారని ఆయన తెలిపారు.



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు

# నకిలీ మందులు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించం..!

వార్త ప్రభావం

- ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణదారులకు జేడీఏ ఉమామహేశ్వరమ్మ వార్నింగ్
- ఉరవకొండలో పలు దుకాణాలను ఆకస్మిక తనిఖీ, క్షుణ్ణంగా రికార్డుల పరిశీలన
- రూ.16.2 లక్షలు విలువైన పురుగుల మందులు, ఎరువుల విక్రయాల నిలిపివేత



ఉరవకొండలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఒక దుకాణంలో పురుగుల మందులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

**ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త**

రైతులకు నకిలీ పురుగుల మందులు, ఎరువులు, విత్తనాలు అంటగట్టి ఎవరైనా మోసం చేయాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే దుకాణ లైసెన్సు రద్దుచేసి బాధిత రైతులు ముందుకొస్తే చీటింగ్ కేసులు పెట్టిస్తామని జిల్లా వ్యవసాయాధికారి (జేడీఏ) ఉమామహేశ్వరమ్మ అన్నారు. 'వార్త'లో బుధవారం "ఉరవకొండలో విచ్చలవిడిగా నకిలీ పురుగుల మందుల విక్రయాలు..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో ఆమె స్పందించి ఉరవకొండ పట్టణంలోని మంజునాథ, ఉమామహేశ్వర ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాలను మధ్యాన్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, బ్యాచ్ నంబర్లు, ఇన్‌వాయిస్‌లు, స్టాక్ బోర్డు, ధరల పట్టిక, తదితర అంశాలను దాదాపు 3 గంటలపాటు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణంలో అనుమతి పొందిన పత్రాలు లేని కారణంగా 15,40,000 రూపాయలు మిగతా 4 లో...




02ATP27_02ATP27.qxd 15-11-2023 PM 10:21 Page 1



# ప్రజల నుంచి విశేష స్పందన మా నమ్మకం నువ్వే జగనన్న

గుమ్మఘట్ట, నవంబర్ 15 ప్రభాతవార్త


కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు గౌని లక్ష్మికాంతరెడ్డి

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని బేలోడు సచివాలయ పరిధిలో జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మికాంతరెడ్డి సర్పంచు ఉమేష్‌రెడ్డి బేలోడు రామాంజినేయులు వైఎస్ ఆర్‌సిపి నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మా నమ్మకం నువ్వే జగనన్న బుక్ లేట్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్ అనే నినాదంతో ప్రజలతో మమేకం అవ్వడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలకు-జగన్ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. నవరత్నాలు పథకాలు ద్వారా అర్హులైన పేదలందరికీ కూడా అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్ కే దక్కిందని అన్నారు. ప్రజలందరూ కూడా జగన్ ఆశీర్వదించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మికాంతరెడ్డి, సర్పంచు ఉమేష్‌రెడ్డి బేలోడ్ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీల శాతం పెంచండి ఏపిఓ అవినాష్

బ్రహ్మసముద్రం నవంబర్ 15 ప్రభాతవార్త,


సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఓ

మండలకేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో ఏఓ నందకిశోర్ అధ్యతన జరిగిన ఉపాదిహామి పథకం రివ్యూ సమావేశం లో ఏపిఓ అవినాష్ మాట్లాడుతూ ప్రజలకు అనావృష్టి వలన పంటలు పండకపోవడంతో ప్రజలు వలసలు వెళ్లే ఉద్దేశంలోవున్న ప్రజలను గుర్తించి వారికి ఉన్నఊరిలోనే ఉపాదికల్పించాలని అన్నారు.అనంతరం ఏఓ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ఉపాది అందించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకొంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈసి జయప్రకాష్,టెక్నికల్ అసిస్టేంట్,పీల్డ్ అసిస్టేంట్‌లు పాల్గోన్నారు

# సంక్షేమ పథకాల సారధి మన జగనన్న -ఎంపిపి

బ్రహ్మసముద్రం నవంబర్ 15 ప్రభాతవార్త,


సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న దృశ్యం

మండలకేంద్రంలోని సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ పూజ అధ్యక్షతన సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన అనంతరం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల సారధి మన జగనన్న ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదన్న ఉద్దేశంతో ప్రజల ఇంటివద్దకే సంక్షేమఫలాలు అందించాలన్న ప్రభుత్వం వాలెంటీర్లను నియమించి వారిద్వారా ప్రజలకు సేవలు అందించిందని అన్నారు.అంధ్రాకు జగన్ ఎందుకు సీయం కావాలి అంటే ప్రజల ఇబ్బందులు కలుగకుండా వందశాతం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగన్ రాబోఏ తరాలకు వారదిగా నిలిచి ప్రజలకు మరింతసేవలు అందించాలంటే మళ్ళీ జగన్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు వివరించారు.ఇంటి దగ్గరకువెళ్ళి ప్రజలకు అందిన సంక్షేమఫలాల బుక్‌లెట్‌లను ప్రజలకు అందించి వైసీపి ప్రభుత్వం మన జగనన్న చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బసవరాజు,ఎంపిటీసి నాగలక్ష్మీ,నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్,జిన్నా మల్లికార్జున తదితరులు కార్యకర్తలు పాల్గోన్నారు

# క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

గుమ్మఘట్ట, నవంబర్ 16 ప్రభాతవార్త


కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గుమ్మఘట్ట పిహెచ్‌సి పరిధిలోని (హెచ్‌డబ్ల్యూసి) హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ పూలకుంట, 75 వీరాపురం లోని క్షయ వ్యాధి గ్రస్తులకు పవర్ గ్రిడ్ కార్పోరేషన్ సామాజిక కార్యక్రమంలో భాగంగా పౌష్టిక ఆహారం అందజేత కార్యక్రమం ఏర్పాటు చేసి వ్యాధి గ్రస్తులకు పౌష్టిక ఆహారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మఘట్ట పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.ఎన్.రమేష్ (టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్) టిబి విభాగం నుంచి ఎ ం.కె.సత్యనారాయణ (టిబి ల్యాబ్ సూపర్‌వైజర్), బి.శ్రీకాంత్‌నాయక్ (టిబి ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్) పాల్గొన్నారు. ఎంఎల్‌హెచ్‌పి ఛాందిని, హేమలత, ఎఎన్‌ఎంలు, ఆశాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 56వ గ్రంథాలయ వారో త్సవాలు

శెట్టూరు, నవంబర్ 15 ప్రభాతవార్త


పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

56వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శెట్టూరు మండలం స్థానిక గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎల్ఎం. ఉమామోహన్‌రెడ్డి, పి.రమాదేవి వారి ఆధ్వర్యంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా రోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉత్సవ ఆల్లో భాగంగా రోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం రోజు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రదర్శించి స్థానిక విద్యార్థులను స్థానిక ప్రజలను అందులో భాగం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి ఎ.రజిని, గ్రామ ప్రజలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# లేపాక్షి గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన

లేపాక్షి, నవంబర్ 15 ప్రభాతవార్త


పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రంథాలయ శాఖ అధికారి జయసింహరాజు ఆధ్వర్యంలో పుస ్తకప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జయసింహరాజు మాట్లాడుతూ విజ్ఞానవంతునికి పుస్తకం ఓ మంచి మిత్రుడు అన్నారు. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. మండలశాఖ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక ప్రదర్శనలో ఆధ్యాత్మిక, ఇతిహాస గ్రంథాలు, కవితలు, నవలలు, చిన్నపిలల కథల పుస్తకాలతో పాటు వివిధ రకాల పుస్తకాలను ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో సర్వ సభ్య సమావేశం

బెలుగుప్ప, నవంబర్ 15 ప్రభాతవార్త


ఎంపిపి మాట్లాడుతున్న దృశ్యం

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపిపి పెద్దన్న అధ్యక్షత వహించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి పెద్దన్న మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకో సారి నిర్వహించే సర్వసభ్యసమావేశానికి చాలా మంది అధికారులు గైర్హాజరవుతున్నారని, వారి పేర్లను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తెలిపారు. ఈ మండలానికి సంబంధించిన అధికారులతో ఒక్కొక్కరితో ఈ మూడు నెలలు జరిగిన అభివృద్ధి గురించి, సమస్యలను గ ఉరించి తెలియజేశారు. మండలంలో ఉండే తాగునీటి సమస్య, హౌసింగ్‌కు సంబంధించి వంటి సమస్యలను సచివాలయ గ్రామంలోనే పరిష్కరించాలని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆ ( గామానికి చెందిన ప్రజా ప్రతినిధులతో హాజరై ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని తెలిపారు. అందులో భాగంగా ప్రతి మండలానికి చెందిన గెజిటెడ్ అధికారులతో వారు చేసిన పనులను చదివి వినిపించారు. అనంతరం మండలంలో జరిగే సమస్యలన్నీ ప్రతి ఒక్కరూ తీర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, ఈఆర్‌డిఓ మాధవరెడ్డి, డిప్యూటీ తహశీల్దారు హుస్సేన్‌పీరా, ఎంఈఓ హరికృష్ణ, వ్యవసాయ అధికారి పృత్యుసాగర్, మండలంలో పని చేసే అధికారులు తదితరులు పాల్గొన్నారు.


హాజరైన అధికారులు , ప్రజా ప్రతినిధులు

# సామాజిక సాధికార బస్సుయాత్రకు తరలివెళ్లిన లేపాక్షి వైకాపా శ్రేణులు

లేపాక్షి, నవంబర్ 15 ప్రభాతవార్త


లేపాక్షి నుండి వైకాపా నాయకులు మోటర్‌సైకిల్ ర్యాలీగా వెళుతున్న దృశ్యం

మండలంలోని పలు గ్రామాల నుండి హిందూపురం పట్టణంలో నిర్వహిస్తున్న వైసిపి సామాజిక సాధికార బస్సుయాత్రకు వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు సామాజిక సాధికార బస్సుయాత్రను ప్రారంభించారు. ఇందులో భాగంగా రాయలసీమ కన్వీనర్, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో హిందూపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక అధ్యక్షతన పట్టణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి లేపాక్షి మండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి, లేపాక్షి ఎంపిటిసి అంజనరెడ్డిల ఆధ్వర్యంలో సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, అశ్వర్థనాయుడు, నాయకులు ప్రభాకర్‌గౌడ్, రమేష్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శంకరప్ప, సయ్యద్‌నిషార్‌లతో పాటు మండలంలోని వైకాపా నాయకులు అధిక సంఖ్యలో మోటర్‌సైకిళ్లపై ర్యాలీగా హిందూపురంకు బయలుదేరి వెళ్లారు.

# గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన

చిలమత్తూరు, నవంబర్ 15 ప్రభాతవార్త



పుస్తకపఠనం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పుస్తకప్రదర్శన ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ అధికారి మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో - ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచిమాటతో పుస్తకం పుస్తకం విలువను ఆవశ్యకతలను తెలుపుతూ పుస్తకం ఒక మంచి నేస్తమన్నారు. పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుండి అలవర్చుకోవాలన్నారు. నేటి చరిత్ర బావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకమన్నారు. అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని విద్యార్థులకు తెలియచేశారు. పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి సంబందించిన పుస్తకాలు, విజ్ఞానం,వినోదం, ఆధ్యాత్మికపుస్తకాలు, కవితలు,కథల పుస్తకాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉర్దూ హైస్కూల్ ఉపాధ్యాయులు ఎస్.నాజీర్‌బాష, సయ్యద్‌అబ్దుల్‌రజాక్, శివయ్య, ఇర్షాద్ అహమ్మద్,పాఠశాలవిద్యార్థినీ,విద్యార్థులు, గ్రంథాలయపాఠకులు పాల్గొన్నారు.

# వైద్యసేవలను ప్రజలకు చేరువ చేయండి

- డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి

కొత్తచెరువు, నవంబర్ 15, ప్రభాతవార్త


సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న డిఎంహెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి

ప్రభుత్వం ఎన్నో రకాల వైద్యసేవలను ప్రజలకు ఉచితంగా అందిస్తోందని, చాలా మంది ప్రజలు దీనిపై అవగాహన లేక వైద్యసేవలకు సుదూర ప్రాంతాలకు వెళుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి సరైన అవగాహన కల్పించి ప్రజలకు వైద్యసేవలను చేరువ చేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని విజయనగర కాలనీలో 104 వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరాన్ని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి అక్కడ ప్రజలెవరూ లేకపోవడంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. రికార్డులలో ఇంత మంది పేర్లుంటే ఇంత వరకు ఎందుకు ప్రజలు వైద్యశిబిరానికి రాలేదని వైద్యసిబ్బందిని నిలదీశారు. ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ప్రజలతో మమేకం కాకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి నెలకొంటున్నదని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యసేవలకు సంబంధించి గర్భవతులు, బాలింతలకు అందిస్తున్న సేవలు, చిన్నారులకు వేస్తున్న టీకాల యొక్క వివరాలను వైద్యసిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పలు విషయాల్లో వైద్యసిబ్బంది సమాధానాలు ఇచ్చేందుకు తత్తర పడడంతో మీ యొక్క విధులను సరిగా నిర్వహించాలని, లేకుంటే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, సిహెచ్‌ఎం వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 18న ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం

- మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి యం.డి.అమృత్‌రాజ్

ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్

ఉరవకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో జరుగుతుందని ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ బుధవారం తెలిపారు. సమావేశానికి మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల మండలస్థాయి అధికారులు, శాశ్వత ఆహ్వానితులు, గౌరవ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు. మండలస్థాయి అధికారులు తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలను ముందుగా సమర్పించాలని కోరారు.

# ఉరవకొండ శాఖా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన

ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త


శాఖా గ్రంధాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పుస్తక ప్రదర్శన దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలతోపాటు గ్రంథాలయంలో అందుబాటులో ఉండే రిఫరెన్స్, పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక్క మంచి పుస్తకం కొనుక్కో అన్న పెద్దల సూక్తికి అనుగుణంగా మంచి స్నేహితుడితో సమానమైన మంచి పుస్తకాన్ని చదువుకోవాలన్నారు. గ్రంథాలయంలో ప్రపంచ నలుమూలల్లో జరిగే విషయాలను అందించే వార్తా పత్రికలు, స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన, విజ్ఞానం, వినోదం, ఆధ్యాత్మిక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రంథాలయాలను వినియోగించుకోవడంవల్ల విద్యార్థులు భవిశత్తుకు బంగారు బాట వేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కొనకొండ్లలో భూమి కొనగోలు చేసి పేదలకు ఇంటిస్థలాలు కేటాయించండి

- జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్ బి.గౌతమికు విన్నవించిన వైసీపీ యువనేత వై.భీమరెడ్డి

ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త


జిల్లా కలెక్టర్ బి.గౌతమికు వినతిపత్రం అందిస్తున్న వైసీపీ యువనేత వై.భీమరెడ్డి

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో సొంత ఇళ్లులేని పేదలు ఉన్నప్పటికీ వారికి ఇళ్ల స్థలాలు కేటాయించలేదని దాదాపు 1,200 మందికి స్థలాలు కేటాయించాల్సి ఉందని రెవిన్యూ అధికారులు వెంటనే భూమిని కొనగోలుచేసి పేదలకు స్థలాలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ బి.గౌతమికు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ యువనేత, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.భీమరెడ్డి కోరారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని జనార్ధన వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం..స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన కలెక్టర్ దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. వై.భీమరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ప్రభుత్వం 28 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించిందని మిగిలిన బెలుగుప్ప, బొమ్మనహాల్, యల్లనూరు మండలాలను కూడా కరవు మండలాలుగా ప్రకటించాలని కోరారు. వలసల నివారణకు తగిన చర్యలు తీసుకుంటూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద అందరికీ పనులు కల్పించడంతోపాటు పని దినాలను 150 రోజులకు పెంచాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ జాబ్‌కార్డులు మంజూరు చేసి పనులు కల్పించాలనికోరారు. తాగునీటి సమస్యతలెత్తకుండా, వచ్చే వేసవిలో నీటిఎద్దడిను నివారించడానికి తగినచర్యలు తీసుకోవాలని, కాలువల్లో నీటి లభ్యత మరికొన్ని రోజులే ఉంటుంది కనుక తాగునీటి అవసరాల కోసం అన్ని చెరువులు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తి సామర్థ్యంతో నింపాలని అవసరమైతే యుద్ధ ప్రాతిపదికన అదనపు మోటార్లతో పంపింగ్ చేపట్టాలని కోరారు. ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో నివశిస్తూ అటవీ భూములు సాగుహక్కు కల్గిన గిరిజనులు, తండావాసులు బ్యాంకుల్లో పంట రుణాలు, అనుబంధ వ్యవసాయ రుణాల కొరకు దరఖాస్తు చేస్తే వాటిని బ్యాంకు అధికారులు మంజూరు చేయడం లేదని దీంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ రుణాలు మంజూరు చేసేలా చూడాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ పథకం కింద జిల్లా వ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్న హరిత సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.గౌతమికు వై.భీమరెడ్డి విన్నవించారు.

# గిరిజన బాలుర గురుకులం విద్యార్థులకు సమస్యలు పరిష్కరించండి

- కలెక్టర్ బి.గౌతమికు విన్నవించిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ బి.గౌతమికు వినతిపత్రం అందిస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలుర గుకులంలో పేద విద్యార్థులు చదువుకొంటున్నారని వారి సమస్యలు పరిష్కరించి సౌకర్యాలు మెరుగుపర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్ బి.గౌతమికు టీఎన్ఎస్ఎఫ్ ఉరవకొండ అధ్యక్షుడు ప్యారం భరత్ కోరారు. వజ్రకరూరులో జరిగిన గనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్యారం భరత్ మాట్లాడుతూ అనంతపురం పార్లమెంటు పరిధిలో దాదాపు 58 వసతిగృహాలు, గురుకుల పాఠశాలల 9 వసతిగృహాలు ఉండగా అందులో 6వేల మంది వరకు విద్యార్థులు ఉంటున్నారని అయితే వారికి సరైన వసతి, టాయిలెట్లు, భోజనశాలలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జగనన్న వసతి, విద్యా దీవెన పథకాలు ప్రచారానికే పనికి వస్తున్నాయితప్ప విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చడంలేదన్నారు. వజ్రకరూరు మండలంలోని గురుకులం, గిరిజన బాలుర పాఠశాలలో 8 టాయిలెట్లు ఉండగా వాటిలో 2,3 టాయిలెట్లను మాత్రమే విద్యార్థులకు కేటాయించి మిగిలిన వాటిని స్టోర్ రూమ్‌లుగా వినియోగిస్తున్నారన్నారు. జిల్లా అధికారులు గురుకులం, హాస్టళ్లను తనిఖీచేసి సౌకర్యాలు మెరుగునకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధన్‌రాజ్, ఉస్మాన్‌బాషా, మహమూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల పరిహారమివ్వండి

- జగనన్నకు చెబుదాంలో కలెక్టర్ బి.గౌతమికు విన్నవించిన సీపీఐ నాయకులు

ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త


కలెక్టర్ బి.గౌతమికు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయల చొప్పున పంటనష్ట పరిహారం అందించాలని సీపీఐ నాయకులు కలెక్టర్ బి.గౌతమికు విన్నవించారు. వజ్రకరూరు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వజ్రకరూరు మండల పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్ ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు పంట వేయని రైతులకు ఎకరాకు 15వేల రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని, జిల్లాలోని అన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని, తక్షణం కరవు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. 2017లో గత ప్రభుత్వం మొదలు పెట్టి 75శాతం పనులు పూర్తి చేసిన సామూహిక బిందు సేద్యంను పథకాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. హెచ్‌ఎల్‌సీ, హంద్రీనీవా కాలువకు రైతులకు సాగు చేసిన పంటలు చేతికందేంతవరకు నీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కమలపాడు పక్కీరప్ప, శర్మస్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- సిడిపిఓ పద్మావతి, ఆర్డిటి ఆర్డి మల్లికార్జున

గుడిబండ, నవంబర్ 15 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ పద్మావతి

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల కళాశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథులుగా ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, సిడిపిఓ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలికలపై వివక్షత తీవ్ర రూపం దాల్చిందని, అలాగే బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాలికలపై లైంగిక వేదింపులు ఎక్కువయ్యాయని వాటిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ, ఎటిఎల్ సావిత్రి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జయ కర్ణాటక రక్షణ వేదికచే మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

బళ్లారి, నవంబర్15, ప్రభాతవార్త;


మహిళలకు కుట్టుమిషన్లు, దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు పంపిణీ చేస్తున్నప్పటి దృశ్యం

నగరంలోని ఏపీఎంసీ ఆవరణలో జయ కర్ణాటక రక్షణవేదిక ఆధ్వర్యంలో 68వ కర్ణాటక రాజ్యోత్సవం సందర్భంగా కర్ణాటక రాష్ట్రంగా నామకరణమై 50 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో సువర్ణ మహోత్సవాల సాంస్కృతిక కార్యక్రమం జరుగగా, వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్‌సుందర్ నేతృత్వం వహించారు. కార్యక్రమాన్ని జి.కె.ఫౌండేషన్ అధ్యక్షుడు జి..కె.స్వామి, కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు నిష్టి రుద్రప్ప, పారిశ్రామికవేత్త డాక్టర్ రమేష్‌గోపాల్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంలో మాట్లాడిన వారు సంఘ సంస్థలు, సామాజిక సమస్యలపై పోరాటం జరపడమేగాకుండా వివిధ సహాయ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాల్లో జయకర్ణాటక రక్షణవేదిక కార్యకర్తలు ఇటువంటి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని, ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు చెందిన మహిళలకు, ఇతర నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కార్యం చేపట్టాలన్నారు. ఈ సందర్భంలో జి.కె.ఫౌండేషన్‌చే నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, దివ్యాంగులకు త్రి చక్ర వాహనాలు పంపిణీ చేశారు. వేదిక జిల్లాధ్యక్షుడు కె.పి.హసేన్, పదాధికారులు నూర్‌మహ్మద్, సుధాకర్‌హెగడే, నగర అధ్యక్షురాలు సునీత, రాష్ట్ర పదాధికారులు కె.నాగరాజ్, రాజు, భాగ్యమ్మ, పద్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# నేడు బళ్లారికి కర్ణాటక సంభ్రమ జ్యోతిరథ యాత్ర

బళ్లారి, నవంబర్15, ప్రభాతవార్త;


సంభ్రమ జ్యోతిరథ యాత్రకు స్వాగతం పలుకుతున్న ప్రజలు, అధికార యంత్రాంగం

జిల్లా యంత్రాంగం, కన్నడ సంస్కృతి శాఖ, సండూరు తాలూకా యంత్రాంగం, వివిధ కన్నడపర సంఘసంస్థల ఆధ్వర్యంలో జిల్లా సరిహద్దు గ్రామమైన శ్రీరామశెట్టి గ్రామంలో కర్ణాటక సంభ్రమ-50 జ్యోతి రథ యాత్రకు మంగళవారంనాడు ఘన స్వాగతం లభించింది. వివిధ వాయిధ్య బృందాలు, సంగీత నృత్య కళాకారుల ప్రదర్శనలతో, తమ జానపద కళాకారుల ఊరేగింపుతో తాలూకా యంత్రాంగం జ్యోతి రథ యాత్రకు ఆహ్వానం పలికారు. సండూరు తాలూకా శ్రీరామశెట్టి గ్రామం నుంచి బండ్రి గ్రామం మీదుగా యశ్వంతనగర్ మీదుగా వివిధ గ్రామ పంచాయతీల మీదుగా సండూరు పట్టణం చేరుకుంది. స్థానిక ఎమ్మెల్యే ఇ.తుకారామ్ రథ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం వేదిక కార్యక్రమాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు. మైసూరు రాష్ట్రాన్ని కర్ణాటక అని నామకరణం జరిపి 50 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వపు మార్గదర్శకం మేరకు సంవత్సరం పొడవునా కర్ణాటక ఇతిహాసం, కళలు, సాహిత్య, సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి యువకుల్లో కన్నడ ప్రాధాన్యతను తెలియజెప్పి జాగృతి కల్పించే యోజనలు చేపట్టినట్లు, ఈ నేపథ్యంలో సండూరుకు జ్యోతిరథ యాత్ర రావడం గర్వనీయమని, రాష్ట్రవ్యాప్తంగా రథయాత్ర ప్రతిచోట సంచరిస్తుందని చెప్పారు. 1973లో మైసూరు రాష్ట్రాన్ని కర్ణాటక రాష్ట్రంగా నామకరణమయ్యింది. నాటి ముఖ్యమంత్రి దివంగత దేవరాజ్‌అరస్ నేతృత్వంలో మైసూరు రాష్ట్రానికి కర్ణాటక రాష్ట్రంగా పేరు మార్చబడిందని తెలిపారు. కర్ణాటక స్వర్ణ మహోత్సవాలు ఆచరిస్తున్న ఈ శుభతరుణంలో కర్ణాటక సంభ్రమ-50 జ్యోతి రథ యాత్రకు అన్నిచోట్ల ప్రజలు హారతులు పడుతున్నారని, ఎందరో మహానుభావుల త్యాగ బలిదానం, సహకారంతో కర్ణాటక రూపుదాల్చిందన్న సంగతి యువతీ, యువకులు గుర్తించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంలో కన్నడ సంస్కృతిశాఖ అసిస్టెంట్ డైరెక్టర టి.హొన్నూరప్ప, సండూరు తహసీల్దార్ అనిల్‌కుమార్, తాలూకాస్థాయి అధికారులతో పాటు వివిధ కన్నడపర సంఘసంస్థల పదాధికారులు, కార్యకర్తలు, సార్వజనికులు పాల్గొన్నారు. ఈ రథయాత్ర 16న బళ్లారికి చేరుకుంటుంది.

## కరువు సహాయక చర్యలు చేపట్టాలి, సిపిఐ, ఏపి రైతు సంఘం

### - కూడేరు తహశీల్దారు కార్యాలయం ముందు మహాధర్నా - కరువు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి

కూడేరు, నవంబర్ 15 ప్రభాతవార్త

కరువు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ, ఏపి రైతు సంఘం కార్యక్రమం నిర్వహించి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయ గోపాల్ మాట్లాడుతూ.. వర్షాలు సరిగ్గా కురవక ఈ ఏడాది నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ఎకరాకు అగ్రి కల్చర్ పంటలకు 50 వేలు హార్టికల్చర్ పంటలకు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 31 మండలాలకు కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు మండలాలుగా ప్రకటించి చేతులదుపుకోవడం సరైంది కాదన్నారు. కరువు సహాయక చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కరువు సహాయక చర్యలు కింద తక్షణం ప్రత్యేక ప్యాకేజీ నిధులు విడుదల చేసి రైతుల రుణాలన్నీ రద్దు చేసి కొత్త రుణాలు మంజురు చేయాలని, వెంటనే ఉపాధి హామీ పనులు ఇవ్వాలని, ఉరవకొండ నియోజకవర్గంలో నిలిచిపోయిన మెగా డ్రిప్ ఇరిగేషన్ పనులను వెంటనే ప్రారంభంచి రైతుకలు అందుబాటులోకి తెచ్చి కరువు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి రమణ, సీపిఐ మండల కా ర్యదర్శి నారాయణమ్మ, మండల నాయకులు వెంకటేష్, మల రాయుడు, ప్రసాద్, ధనరాజ్, కాసిం, పీరా, నారాయణస్వామి, నల్లప్ప, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

56వ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా రెండవ రోజు అనంతపురము నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్.ఎం. ఉమామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజున విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడమే కాక గ్రూప్-2 పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం మోహన్‌రెడ్డి చొరవతో ఫైన్ ఇండియా మ్యాగజైన్ వారిచే విద్యార్థినీ విద్యార్థులకు దాదాపు 350 మందికి పైగా పోటీ పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా వ్యాసరచన పోటీలు, వృత్తలేఖనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలు రాసే విద్యార్థినీ విద్యార్థులు ప్రతిభను గుర్తించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ ఉమామోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రూప్-2 పరీక్షలకు ఫైన్ ఇండియా మ్యాగజైన్ వారి ఆధ్వర్యంలో జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రంథా లయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థినీ విద్యార్థులకు ఆ కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథ్యాలయ చైర్మన్ ఎల్ఎం. మోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సమస్త కార్యదర్శి రమ, జిల్లా వయోజన విద్యాధికారి ఆంజినేయులు, డిప్యూటీ లైబ్రేరియన్ సుబ్బరత్నమ్మ, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

## కరువు సహాయక చర్యలు చేపట్టండి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి

శింగనమల, నవంబర్ 15 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్, రబిలో సాగు చేసిన పంటలను వర్షాలు లేక ఎండిపోయాయని, రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జిల్లా వ్యాప్తంగా రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టి తక్షణమే ఆదుకోవాలన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఐ, ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి చెన్నప్ప యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలా లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేసి నష్టపోయారని, వర్షం కోసం ఎదురు చూసి కొందరు పంటలు వేయలేక రెండు విధాలుగా నష్టపోవడం జరిగిందని, అయితే ఇంత వరకు ప్రభుత్వం నుంచి సహాయం అందలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా కరువు ఉంటే కేవలం 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకున్నారు తప్పా రైతాంగాన్ని ఆదు కునేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు విమర్శించారు. అనంతరం తహశీల్దారు ఈశ్వరమ్మకు వారు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజినేయులు, సహాయ కార్యదర్శి మధుయాదవ్, రైతు సంఘం కార్యదర్శి రాము, నేసే మధు, వెంకటరెడ్డి, చంద్రశేఖర్, మునిస్వామి, నాగభయన్న, రామసుబ్బారెడ్డి, సుంకన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారు ఈశ్వరమ్మకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

## నగరంలో 26, 46, 2, 10, 4 డివిజన్లలో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు షూరిటీ

అనంతపురం అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త

నగరంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. బుధవారం అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు 26, 46, 2, 10, 4 వార్డులలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చ ఏపట్టే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి గ్యారెంటీ బాండ్లను అందించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, ప్రతి ఏటా రైతులకు 20వేల ఆర్థిక సాయం 20 లక్షల మంది య ఉవతకు ఉపాధి, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు 3వేల నిరుద్యోగ భృతి, బీసిల రక్షణ చట్టం, ప్రతి ఇంటికీ రక్షిత త్రాగునీటి కుళాయి కనెక్షన్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు పార్టీ శ్రేణులు పేర్కొ న్నారు. కార్యక్రమంలో సమన్వయ కర్త వంకదారు వెంకట కృష్ణ, చిరోళ్ల రామాంజినేయులు, నాయకులు పావురాల శేఖర్, బోయ మూర్తి, మురళీ, సాధిక్, రమేష్‌బాబు, తెలుగు మహిళలు కృష్ణవేణి, కల్పనా రాణి తదితరులు పాల్గొన్నారు.





బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

## అనంత జిల్లాలోని రైతుల అన్ని రకాల అప్పులను రద్దు చేయాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున.

అనంతపురం రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలోని రైతుల అన్ని రకాల అప్పులను ప్రభుత్వం రద్దు చేసి అదుకోవాలని కోరుతూ బుధవారం అనంత తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్, రబీలో లక్షల హెక్టార్లలో రైతులు వేసిన పంటలు అన్ని ఎండిపోయివారు అప్పుల ఊబిలో కూరుకుపోయారు చాలా మంది రైతులు లక్షల ఎకరాలల్లో పంటలు పెట్టీ నష్టపోయి మిగిలిన వాటీలో వారు దుక్కి దున్ని విత్తనాలు చేసు కోవడానికి సిద్దంగా ఉండి వర్షాల కోసం ఎదురుచూసి వర్షాలు రాకపోవడంతో రైతులు రెండు విధాలుగా నష్టపోవడం జరిగింద న్నారు. రైతు లు ఇంత నష్టపోయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించక పోవడం దారుణమన్నారు. అనంత జిల్లా మొత్తం కరువు ఏర్పాడిన ప్రభుత్వం మాత్రం 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటీంచి రైతులకు అన్యాయం చేస్తుందన్నారు. కావున తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే ఆహార పంటలకు ఎకరాకు రూ.25 వేలు, అగ్రికల్చర్ పంటలకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరి హారం అందించి రైతుల అన్ని రక రాల అప్పులను రద్దు చేయాల న్నారు. అనంతరం వారు డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామకృష్ణ, నరేష్, ధనుంజయ, వెంకటనారాయణ, గోవింద నాయక్, నగేష్, ఎర్రపోతన్న, హనుమంతు, నాగభేషణ, వేణు, పాండు, విజయ్, వెంకటరా ముడు, రెడ్డప్ప, వెంకటేష్ నాయక్, మహేష్, రామాంజినేయులు, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

## క్రికెట్ మ్యాచ్‌ను తిలకిస్తున్న జేసి పవన్‌రెడ్డి

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

ముంబై వాంఖడే స్టేడియంలో ఐసిసి వరల్డ్ కప్ మొదటి సెమీ ఫైనల్ భారత్-న్యూజిలాండ్ మ్యాచ్ బుధవారం సాగింది. అనంతపురం పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ జెసి పవన్‌రెడ్డి అక్క డికి వెళ్లి మ్యాచ్ ప్రత్యేకంగా వీక్షించడం విశేషం. జెసి పవన్‌రెడ్డికి మొదటి నుంచి క్రికెట్ అంటే ఎంతో ఇష్టమైన విషయం అన్నది తెలిసిందే.





ముంబాయిలోని వాంఖడే స్టేడియంలో పవన్‌రెడ్డి

## సమస్యను పరిష్కరించిన ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని 2వవార్డు ఏటిగడ్డపాలెంలో అండర్ డ్రైనేజి నీళ్లు తాగునీటి పైపుల్లోకి చేరి నీరు కలుషితమై గత ఆరు నెలలుగా నీరు మురికిగా వస్తున్నాయని ఆ వార్డు ప్రజలు సమస్యను వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన స్పందించి తక్షణమే సంబంధిత అధికారు లను పిలిపించి దగ్గరుండి పైపులైన్లను మార్పించి సమస్యను పరిష్కరించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఫయాజ్‌బాషకు కృతజ్ఞతలు తెలిపారు.



పనులను పరిశీలిస్తున్న ఫయాజ్‌బాష

## నవభారత్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

భారత మొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నవభారత్ పాఠశాలలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలు నిర్వహించారు. ప్రీ ప్రైమరీ పిల్లలు విభిన్న వస్త్ర ధారణలతో పెరెడ్ నిర్వహించారు. భారతదేశ సంస్కృతిని పెంపొందించే నృత్యాలు, పాటలు, సందేశాత్మకమైన నాటికలు ఆకట్టుకున్నాయి.



బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## మినర్వా పాఠశాలలో బాలల దినోత్సవ సంబరాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక అశోక్ నగర్‌లోని మనర్వా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా జరిగిన ఈ వేడుకల్లో విద్యా ర్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. విభిన్న వేషధారణ, సందేశాత్మక ఏకాంకికలు, ఆటలపోటీలు, నృత్యాలతో కార్యక్రమాలు ఆద్యంతం వినోద, విజ్ఞాన దాయకమై అలరించాయి. మినర్వా పాఠశాల కరస్పాండెంట్ భాస్క ర్‌రెడ్డి మాట్లాడుతూ.. కల్లకపటమెరుగని దైవ స్వరూపాలైన బాలలను చాచా జీ లాంటి ప్రేమతో నెహ్రూ వారిని ఎలా ఆదరించే వారో తెలి యజేశారు. రేపటి పౌరుల భవిష్యత్తుకై భారతదేశంలోనే మొట్టమొదటి ఐఐటి కాలేజ్‌లను నిర్మించారు. పల్లె ప్రాంతాల్లోని బాలబాలికల కొరకు మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని మొదటగా ఏర్పాటు చేసి బాలల బంగారు భవిష్యత్తుపై గట్టి పునాదులు వేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చివరగా విజే తలైన విద్యార్థులకు బహుమతులతోపాటు, మిఠాయిలను పంచిపెట్టడం జరిగింది.





బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## 16 నుంచి కెజిబివి ఉద్యోగులకు శిక్షణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నూతనంగా ఎంపిక కాబడినటువంటి కెజిబివి ఉద్యోగులకు పరిచయ శిక్షణ-2ను బుక్కరాయసముద్రం మండలం వడియంపేటలో ఉన్న వైవి. శివారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 16 నుంచి 21వ తేది వరకు 6 రోజులపాటు ఏర్పాటు చేసినట్లు సమగ్ర శిక్ష ఏపిసి వర ప్రసాదరావు, జిసిడిఓ మహేశ్వరి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి మొత్తం 214 మంది హాజరవుతారని, వీరికి శిక్షణ ఇవ్వడానికి 19 మంది రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేశామని, స్టేట్ అబ్జర్వర్ కూడా వస్తారని తెలిపారు. ఈ శిక్షణకు మొత్తం 214 మంది సబ్జెక్టులు వారీగా హాజరవుతున్నారని తెలిపారు.

శిక్షణకు కావలసిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, 6 రోజులపాటు శిక్షణ సజావుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## సురక్షితమైన పాలనను అందిస్తున్న జగనన్నను మనసారా ఆశీర్వదించండి

### - ప్రజలను కోరిన ఎంపీపీ భోగాతి, వైసీపీ నేత లావనూరు

### - రామగిరిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

పామిడి, నవంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రానికి సురక్షితమైన పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోసారి మనసారా ఆశీర్వదించాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిదిలోని రామగిరిలో బుదవారం సర్పంచు పార్వతీ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తుండటం ద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతిని చూసి ప్రజలు ఆయనను మరోసారి మనసారా ముఖ్యమంత్రిగా గెలిపించాలని తద్వార రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. అనంతరం ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధు సూదన్‌రెడ్డి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి శ్రేణులతో కలిసి పల్లెనిద్ర చేశారు. ఇదిలావుండగా రామగిరి దిగువతండాకు చెందిన బాలునాయక్ రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారని తెలుసుకున్న వారు ఆయనను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భోరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్‌డి శశికళ, గుత్తి ఆత్మ కమిటీ చైర్మెన్ సోమశేఖర్, వైస్‌ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ సభ్యులు మజ్జిగ రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామాంజనేయులు, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లాల రమణారెడ్డి, నాయకులు బద్రీనాయక్, సచివాలయ ఉద్యోగులు, గృహసారధులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్క రిస్తున్న ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి



గాయపడ్డ వైసీపీ కార్యకర్తలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న దృశ్యం

## రూరల్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

అనంతపురం, నవంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రూరల్ ఎస్ఐ రమణ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బుధవారం ఆలమూరు రోడ్డులోని పలు కేఫ్‌లో తనిఖీలు నిర్వహించారు. రోడ్డుపై వచ్చే పలు వాహనాలను తనిఖీ చేపట్టారు. ముఖ్యంగా అక్కడ పలు విద్యాసంస్థలు ఉండడంతో కేఫ్‌లకు వచ్చే విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులతో మాట్లాడుతూ బంగారు భవిష్యత్తుకు విద్య ఎంతో అవసరమని అన్నారు. సమయాన్ని కేఫ్‌లలో కూర్చుని వృథా చేయరాదని అన్నారు. ఎక్కువ సేపు కేఫ్‌లో కాలక్షేపం చేయడం, ఇతర చెడు అలవాట్లకు గురికాకుండా ఉండాలని విద్యార్థులకు తెలిపారు. బాగా చదువు కోవాలని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా చదువుపై ధ్యాస పెట్టాలన్నారు. కేఫ్ యజమానులకు కూడా పలు సూచనలు చేశారు. ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించమని, కేఫ్‌లకు వచ్చే వారిపై ఒక నిఘా పెట్టాలన్నారు. ఎక్కువ సేపు కేఫ్‌లలో ఉండనివ్వరాదని, గుంపులు గుంపు లుగా ఒక చోట చేరనివ్వకుండా, పని తదనంతరం వారికి పంపివేయాలని తెలిపారు. శాంతి భద్రత పరిరక్ష ణకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.





విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇస్తున్న దృశ్యం

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ రమణ

## మండల సిపిఐ కమిటీ రద్దు

### - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి

శింగనమల, నవంబర్ 15 ప్రభాతవార్త

సిపిఐ మండల సమితి సమావేశం ఆ పార్టీ మండల కార్యదర్శి తరిమెల రామాంజినేయులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెన్నప్ప యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి మాట్లా డుతూ.. మండల వ్యాప్తంగా సిపిఐ పార్టీ నూతన శాఖలు ఏర్పాటు చేసుకోవాలని భారత కమ్యునిస్టు పార్టీలో ప్రజా సంఘాలను ఏర్పాటు చేయాలని పార్టీలో చురుకైన కార్యకర్తను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగిం చాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న సిపిఐ మండల కమిటీని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. నూతన కమిటీ ఎన్నికయ్యే ంత వరకు నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, రాము, మండల అధ్యక్షులు మునిస్వామి, లక్ష్మిరంగయ్య, రామసుబ్బారెడ్డి, రుప్లానాయక్, రవి శంకర్, నాగరాజు, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వావమి

## స్వాతంత్ర్య కాంక్షను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో జన్మించి స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసి ప్రపంచానికి తెలియని గొప్ప స్వాతంత్ర్య సమరయోదుడు బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, యువ జన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో జన్ జాతీయ గౌరవ్ దివాస్‌ను నిర్వహించి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాతి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయమారుతి, ప్రగతి పథం యూత్ అసోషియేషన్ కార్యదర్శి వై.పవన్, ఎంట్రి ప్రెన్యూరార్ రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐక్య రాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క యువత స్వాతంత్ర్య కాంక్షను స్ఫూర్తిగా తీసకోవాలని అలాగే దేశం కోసం ప్రాణ త్యాగం చేసి సమాజానికి తెలియకుండా ప్రాణ త్యాగం చేసిన ఒక గిరిజన ప్రాంతంలో పుట్టి దేశం కోసం ప్రాణాలు అర్పించిన బిర్సా ముండా లాంటి ఎంతో మంది దేశ నాయకులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందిం చారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోష యేషన్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు శేషాద్రి, నందిత, వైష్ణవి, భరత్, ప్రశాంత్, యువతీ యువకులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

## చీటీల పేరుతో మోసం చేస్తున్న టీచర్ సస్పెన్షన్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

చీటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న రాప్తాడు హై స్కూల్ టీచర్ జి.రమేష్‌ను సస్పెన్షన్ చేస్తూ డిఈఓ వి.నాగరాజు ఐదు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. రాప్తాడు హై స్కూల్ జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రమేష్ చీటీల పేరుతో గత 20 సంవత్సరాల నుంచి చీటీ ఫండ్ కంపెనీని నడుపుతూ ప్రజల అందరి దగ్గర సొమ్మును వసూలు చేసి, ప్రస్తుతం ఒక సంవత్సర కాలం నుంచి చీటీల సొమ్ము ఎవరికీ ఇ వ్వకుండా తాను స్థిరాస్తులు రూపంలో దాచుకొని దాదాపుగా మూడు కోట్ల రూపాయలు మోసం చేసినందుకు బాధజతులు మాచర్ల రాజు, రామకృష్ణారెడ్డి, నరసింహులు, గంగిరెడ్డి, శ్రీనివాసులు తదితరుల ఫిర్యాదు మేరకు అనంతపురం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. క్రైం నెంబర్ 259/2023, అండర్/ఎస్ 420 ఐపిసి, చిట్‌ఫండ్ చట్టం 1982 సెక్షన్ 76 ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. అందువల్ల అతన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్‌సి నెంబర్ 2753/ఎ3/2023 ఉత్తర్వుల మేరకు సస్పెండ్ చేయడం జరిగింది.

## విజయవంతంగా ఏపిటిఎఫ్ 1938 సభ్యత్వ నమోదు కార్యక్రమం

కూడేరు, నవంబర్ 15 ప్రభాతవార్త

కూడేరు మండలంలో ఏపిటిఎఫ్ 1938 సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ఏపిటిఎఫ్ నాయకులు ఉదయగిరి మహ్మద్ రఫీ, ఆంజినేయులునాయక్ మల్లికార్జునరెడ్డి నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే సిపిఎస్, జిపిఎస్‌లను రద్దు చేసి ఓ పిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ లోన్లు, ఏపిజిఐఎల్ పేమెంట్లు వెంటనే చెల్లించాలన్నారు. జిల్లాలో పెం డింగ్‌లో ఉన్న ఇంగ్లీష్ ప్రమోషన్స్ వెంటనే కల్పించాలని, తద్వారా ఇంగ్లీష్ బోధనకు సహక రించాలన్నారు. ఎంపిఎస్ ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లి ంచడంతోపాటు ఎంఆర్‌సిలో పని చేస్తున్న ఉదో ్యగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉపాధ్యాయులు

**PUBLIC NOTICE**

Be it know to all in public and to **PATHAN ALISHA CHUNNU,** D/o Pathan Rasool Khan R/o. H. No. 6-177, Chinna Bazar, Near Chintaman Chettu, Tadipatri, Anantapur District, Andhra Pradesh 515411. That my client Anchala Mansoor S/o Anchala Sharif, age about 37 Years, Occ: Private Empl., R/o. 8/1540, Guntakal road, Opp MBA collage, Gooty, Anantapur (Dist) , AP, presently residing in Motinagar, Hyderabad has pronounced "First Talak under **"TALAQ-E-AHSAN"** (revocable divorce within the iddath period) which comes under "Talak-e-Sunnat" or "Talak-ul-Raje" by uttering word " **TALAK**" to his wife Pathan Alisha Chunnu, D/o Pathan Rasool Khan in the presence of two attested witnesses, on this 18th day of July, 2023, without any force coercion or duress and in accordance with Islamic Practice my client has deposited a sum of Rs. 15,000/- @ Rs. 5000/ per month in her bank account vide A/c. No. 50100121848710, HDFC Bank, sherlingampally branch, towards the maintenance of her Iddath period (for 3 lunar months) and prompt Maher of Rs 5,000/- (Rupees Five Thousand only) has already been paid on the day of Nikah. This information published in the due compliance of the proceeding to be followed during the Talaq declaration.

**M/S. LEXLORE LAW FIRM**
Advocates & Consultants
**MOHD. MUSTAQ AHMED SIDDIQUI**
Advocate-High Court of Telangana
Flat No. 101; Plot No.100, above Punjab National Bank, Vasudeva Reddy Nagar, Attapur @ Pillar No.143, Hyderabad-500048.
**Cell No. 7995774603.**

## గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన

యల్లనూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరిం చుకుని మండల కేంద్రంలోని గ్రంథాలయంలో బుధవారం పుస్తకప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ప్రకాష్‌రెడ్డి, జెడ్‌పిహెచ్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీరంగయ్య, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



పుస్తకాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

## సీఎం జగన్ జనరంజక పాలనను మరోమారు తీసుకొద్దాం

### - జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 15 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనను మరోసారి తీసుకొద్దామని వైసీపీ జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ పంచాయితీలో 1వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు ఉదయ్, జేసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, రూరల్ క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తొలుత వైసీపీ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం సచివాలయాల పరిధిలో ప్రజలకు వైసీపీ పాలనలో చేకూరి న ఆర్థిక లబ్దిని వివరించే పోస్టర్లను పంచాయితీ కార్యదర్శి ముత్యాల రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నేతలు వాలెంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచు ఉదయ్ మాట్లా డుతూ.. పంచాయితీ పరిధిలో గతంలో ఎన్నడూ లేని రీతిలో అభివృద్ధి జరుగుతోంది అంటే అందుకు ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి చేస్తున్న కృషి కారణం అన్నారు. పంచాయితీ పరిధిలో మంచి నీటి సమస్య శాశ్విత పరిష్కారం రూ. 1.20 కోట్లు అందించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతోం దన్నారు. రాష్ట్రంలో వై నీడ్స్ ఏపి జగన్ ఎంత ముఖ్యమో అనంతపురం నగరానికి వై నీడ్స్ అనంత వెంకటరా మిరెడ్డి అంత ముఖ్యమని మరోమారు ఎమ్మెల్యేగా అనంతను సీఎంగా జగన్‌ను చేసుకునేందుకు యజ్ఞంలా పని చేద్దామని పిలుపునిచ్చారు. జేసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివా సరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మరోమారు ముఖ్యమంత్రిగా సీఎం జగన్‌ని, ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనపై ఉందన్నారు. గత చంద్ర బాబుపాలనకు నేటి జగన్ పాలనకు ఉన్న తేడాను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో లబ్దిదారులంతా వైసీపీకి ఓటు వేసేలా పని చేయాలని పిలుపునిచ్చారు. రూరల్ క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్ మాట్లాడుతూ.. అనంతపురం నగరానికి ధీటుగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీలలో రోడ్లు, డ్రైనేజీలను మౌలిక వసతులను కల్పిస్తున్న ఏకైక ఎమ్మెల్యే అనంత మాత్రమే అన్నారు. నాలుగు పంచాయితీల పరిధిలోని తాగునీటి పరిష్కారం కోసం పిఏబిఆర్ ద్వారా శాశ్విత మంచి నీటిని అందించే బృహత్తర కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారన్నారు. మరోమారు వైసీపీకి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచు సుమిత్ర, నాయకులు చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి, నాని, శ్రీనివాసులు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైసీపీ నేతలు

## క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించిన అమిత్ రఘువీర్

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

ఇండియా, న్యూ జిలాండ్ ముంబైలో బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను మాజీ మంత్రి సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి, కుమారుడు అమిత్ రఘువీర్‌తో కలిసి మ్యాచ్ తిలకించారు. రఘువీరారెడ్డి కుటుంబ సభ్యుడు శుభన్ గిల్ కొట్టిన సిక్స్‌ను క్యాచ్ పట్టడం జరిగింది.

04ATP15_04ATP15.qxd 15-11-2023 PM 11:10 Page 1



## దేవరపల్లిలో అన్ని మౌళిక వసతులు కల్పించడం జరుగుతుంది - జిల్లా కలెక్టర్

హిందూపురం టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

దేవరపల్లి గ్రామంలో అన్ని మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. బుధవారం హిందూపురం మండలం దేవరపల్లి గ్రామ వద్ద ఎంఎస్ బిల్లేట్లు, టిఎంటి బార్‌లు తయారీ పరిశ్రమ విస_్తరణ కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఏపిపిసిబి ఎన్విరాల్‌మెంటల్ ఇంజనీర్ పివి కిషోర్‌రెడ్డి, ఏపిపిసిబి ఏఈఈ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవరపల్లి గ్రామంలో సిఎస్‌ఆర్ క్యాకలాపాల ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, కార్మికులకు పిఎఫ్, ఇఎస్‌ఐ అందించడం, అర్హతల ప్రకారం స్థానిక ఉపాధి, దేవరపల్లి, చుటు ్టపక్కల గ్రామాల అభివృద్ధి చేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలన్నారు. పర్యావరణ ాన్ని సమతుల ్యంగా మనందరి సమిష్టి బాధ్యతన్నారు. ఈ విషయంలో మన ం రానున్న తరాలకు రుణపడి వున్నాము. స్వయం పరిపూర్వకమైన జీవన విధానం, అందరికి అవసరమైనంత అందు బాటులో వనరులు పర్యావరణానికి పర్యా వరణాన్ని అనుకూలమైన అభివృద్ధి తెలిపారు. ఈఐఎ నోటిఫికేషన్ నెంబర్ ఎస్ఒ 1533, తేది 14.09.2006 ప్రకారం భార త ప్రభుత్వం పర్యావరణం అడవులు, వాతావరణ మార్పుల మంత్రి త్వ శాఖ (ఎంఇ ఎఫ్ అండ్ సిసి) జారీ చేసిన తదుపరి సవరణల మేరకు హిందూపురం మండలం దేవర పల్లి గ్రామ ంలోని శ్యామ్ ఫెర్రస్ లిమిటెడ్, సర్వే నెంబర్ 67/2, 68/2 దేవరపల్లి (గ్రా) హిందూపురం (మం) శ్రీసత్యసాయి జిల్లా ఎంఎస్ బిల్లేట్లు మరియు టిఎంటి బార్‌లు తయారీ పరిశ్రమ విస్తరణ కోసం ప్రజా భిప్రాయ సేకరణను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణల త, వివిధ స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

## జగన్కు ఓటమి భయం పట్టుకుంది...
### అందుకే అడ్డదారిలో గెలవాలని అరాచకాలు సృష్టిస్తున్నాడు... మాజీ మంత్రి కాలవ ఫైర్

రాయదుర్గం, నవంబర్ 15 ప్రభాతవార్త:

జగన్మోహన్‌రెడ్డికి 2024ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుందని అందుకే రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి ఎలాగైనా గెలవాలని అడ్డదారులోన్ల వెళ తున్నట్లు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. కడప జిల్లా పులివెం దుల ని యోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీటెక్ రవిని అన్యాయంగా ఆక్రమంగా అర్ధరాత్రి అరెస్టుచేసిన విధానాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పదినెలల క్రితం నమోదైన కేసును కిడ్నాప్ తరహాలో అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు.

బీటెక్ రవీంద్రారెడ్డి పులివెందుల్లోనే స్థానికంగా ఉన్నాడని, ఈమధ్యనే ఎస్పీని కూడా కలిసి వచ్చారని అప్పుడు అరెస్టు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. చట్ట వ్యతిరేకంగా రాజ్యాంగ నిబంధనలను పోలీసులు తుంగ లో తొక్కారని ఆరోపించారు. 2024సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ చిత్తూచిత్తుగా ఓడిపో తుం దనే సర్వే రిపోర్టులతో ఏం చేయాలో దిక్కుతోచక ప్రతి పక్షాలను ఇబ్బందులకు గురిచ ేయ డమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి వెళ్లినా టిడిపి, జనసేన కూటమికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇద్దరు తెలు గుదేశం పార్టీ ఇన్చార్జీలను అరెస్టు చేయించడం జగన్‌మోహన్‌రెడ్డి పిరికితనానికి నిదర్శనం అన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు.

## ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, నవంబర్ 15 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కొనియాడారు. బుధవారం మండల పరిధిలోని పెరవలి గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె వైకాపా నాయకులతో కలిసి వైకాపా జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాలుగున్నరేళ్లప్రభుత్వ పాలనలో పేదలకు అందించిన లబ్ధిబోర్డును ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో ఎంతో మార్పు తెచ్చాయన్నానరు. గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పేదల జీవితాలు బాగుపడాలన్నా ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ ముఖ్యమంత్రి జగనే కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఏపి నాటక అకాడమి చైర్‌ప ర్సన్ హరిత, ఎంపిపి యోగేశ్వరి, వైసీపీ జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి రవి కుమార్ నాయక్, జెసిఎ కన్వీనర్ రమణ, వైసీపీ నాయకులు శ్రీకాం త్‌రెడ్డి, పరందామరెడ్డి, రైతు సంఘం నాయకులు ఎన్‌వి.నారాయణ, నాగవర్ధన్‌రెడ్డి, శకుంతలమ్మ, ఉల్లికల్లు వెంకటనారాయణ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వైసీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

## బిసిల సమావేశాన్ని జయప్రదం చేయండి - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి నాలుగున్నరేళ్లుగా పూర్తిగా కుంటుపడిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించేందుకు ఈ నెల 17న శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురం నగర శివారుల్లో తాడిపత్రి రో డ్డులోని షిర్డిసాయి కళ్యాణమండపంలో ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారం భమవుతుందన్నారు. జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో బిసిలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కుదింపు, బిసి కార్పోరేషన్ల నిర్వీర్యం తదితర జగన్ ప్రభుత్వ చర్యలు బిసిల అభ్యున్నతికి గొడ్డలిపెట్టుగా మారాయన్నారు. ఈ నేపథ్యంలో బిసిలకు వైసీపీ ప్రభుత్వం నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటంలో భాగంగా కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిల పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కావున వెనుకబడిన వర్గాల ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాలవ విజ్ఞప్తి చేశారు.



మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

## ్చమంచిపాలన మనసారా ఆశీర్వదించండి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం నవంబర్ 15 ప్రబాతవార్త

రాష్ట్రానికి మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ని ప్రజలు మనసారా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వెంకటాపురం,దయ్యాలకుంటపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు.ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్దిని క్షుణ్ణంగా ఆయా కుటుం బాలకు వివరించారు.స్థానిక సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. దృష్టికి వచ్చిన సమస్యలను సంబందిత అధికారులకు పరిష్కరిం చాలని సూసించారు.అనంతరం వారు మాట్లడుతూ రాష్ట్రంలోని పేదలకు లబ్ది చేకూర్చాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఎలాంటి సిఫారసు లేకుండా పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు.పేదల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, చెన్నంపల్లి రాజశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, సింగి ల్‌విండో అధ్య క్షులు పెద్దవె ంకటరెడ్డి, ద్యలకుంటపల్లి ఎంప ీటీసీ శివారెడ్డి, మండలకన్వీనరు నరేష్, కాలవ వెంకటలక్ష్మి, ముత్యాలు శీనా, పూలనారాయణ స్వామి, కాలవ నారాయణస్వామి, సర్పంచులు పార్వతి, సద్దారమేష్, కాటమ య్య, ఎస్సీ సెల్ మండలకన్వీనర్ వరికూటికాట మయ్య,డీలరు శివయ్య తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

## ఎస్‌టి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని - సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:

షెడ్యుల్ తెగల అభివృద్ది కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నాయని, వాటిని వినియోగించు కోవాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జన్‌జాతీయ గౌరవ దివస్ వేడుకలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలు త గిరిజననాయకుడు, స్వాతంత్రసమరయో ధుడు డు బిర్స ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో నందు సంయుక్త కలెక్టర్‌తో పాటు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు,జిల్లాలోని గిరిజన నాయకులు రామానాయక్, కృష్ణానాయక్, తదితరులు పాలో ్గన్నారు. అనంతరం సంయుక్త కలెక్టర్ మట్లాడుతూ, నవ ంబర్ 15న ప్రముఖ స్వాతంత్ర సమరయోధులైన గిరిజన నాయకులను స్మరించుకుంటూ జాతీయ గౌరవ దివస్ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలి యజేశారు. అందులో భాగంగాజిల్లాలోనిగిరిజనులకు విశేషకృషి చేసిన వారిని స్మరించుకోవడం కోస ం ఈ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. గిరిజన హక్కుల కోసం పోం ాడిన యోధుడు ముండా తెగకు చెందిన ప్రజలలో రాజకీయ చైతన్యం కోసం కృషి చేసి వారిలో దేశభక్తి నింపిన వీరుడు బిర్సా ముండా అని కొనియాడారు. గిరిజన తెగల మధ్య జన్యు, జాతి, సాం స్కృతిక, సామాజిక వ్యత్యాసాలు ఎన్నో ఉన్నాయని, దేశంలో 700 పైగా గిరిజన తెగలు ఉన్నాయన్నారు. భారతదేశ ంలో మొత్తం మీద గిరిజన జనాభా రమారమి 12శాతం ఈశ్యాన్య రాష్ట్రా ల్లోనే నివశిస్తున్నట్లు తెలిపారు. వేగంగా జరుగుతున్న పట్టణీకరణ వల్ల గిరిజన ఆవాసాలు కోల్పోవడం, జీవనోపాధులు తగ్గిపోవడంజరుగు తున్నప్పటికీ గిరిజనులు తమ పూర్వీకుల నుండి అందిపుచ్చుకున్న వారసత్వ సంపదను ఆచార, వ్యవహారాలు, సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటున్నా రన్నారు. గిరిజన జానపద గాధలు, కథలు, సాహిత్యం, నృత్యాలు ఆటపాటలు వారి జీవితాలను సుసంపన్నం చేస్తున్నాయన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ మొదట రామనాయక్, కృష్ణనా యక్‌లను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రవ ంలో సాంబశి వుడు, యశోదమ్మ, శివకుమార్, దుర్గాప్రసాద్, ప్రసాద్, సురేష్, వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్



గిరిజన నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

## చల్లా సుబ్బరాయుడు సేవలు ఎనలేనివి - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త

మాజీ మంత్రి చల్లా సుబ్బరాయుడు సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. చల్లా సుబ్బరాయుడు జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం పట్టణంలోని యల్లనూరురోడ్డు సర్కిల్‌లోని చల్లా సుబ్బరాయుడు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్య క్రమంలో పలువురు వైసిపి నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.

చల్లా సుబ్బరాయుడు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



## ఎన్నికలకు 100 రోజులే గడువుంది..నిత్యం ప్రజల్లో ఉండండి..!
### - ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
### - ఉరవకొండ, వజ్రకరూరు మండలాల నాయకులతో సమావేశం

ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలకు కేవలం 100 రోజులు మాత్రమే గడువు మిగిలి ఉందని నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులతో సమావేశమై వారికి దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నెలరోజులపాటు నిర్వహించతలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టబోయే మహాశక్తి, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, అన్నదాత, యువగళం కార్యక్రమాల గూర్చి సవివరించాలన్నారు. అదేక్రమంలో పోలింగ్ బూత్‌ల వారిగా ఓటర్ల జాబితాపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికార పార్టీ నాయకులు కుట్రలు చేసి తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల ఓట్లు తొలగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్ప న్నమైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండలంలోని బూదగవి, నింబగల్లు, చిన్నముష్టూరు, వెలిగొండ, వ్యాసాపురం, లత్త వరం, లత్త వరం తండా, రేణు మాకులపల్లి, మోపిడి, వజ్రక రూరు మండలంలోని వజ్రకర ూరు, తట్రకల్లు, గంజికుంట, ఎన్. ఎన్.పి.తండా, పందికు ంట, రాగులపాడు, కడమలకుంట, పి.సి.ప్యాపిలి, పెద్ద తండా, వెంకటా ంపల్లి, జరుట్ల రాంపురం గ్రామాల క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

## ప్రజా ఆరోగ్య రక్షణకు పెద్ద పీట వేస్తున్న సీఎం జగన్
### అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 15 ప్రభాతవార్త

దేశంలో ఎ క్కడా లేని రీతిలో ప్రజా ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నాఏరు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని బిందెల కాలనీ, రాజీవ్ కాలనీ, రామచంద్ర నగర్‌లలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ఎమ్మెల్యే అనంత వె ంకటరామిరెడ్డి బుధవారం పరిశీలించారధీ సందర్భంగా ఆయా క్యాంపులకు విచ్చేసిన ప్రజలతో అక్కడ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చొరవ చూపాలని వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే తొలిసారిగా ప్రజల ముంగిటకే వైద్య సేవలను తీసుకెళ్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇంటి వద్ద ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు తీసుకొచ్చి వైద్య సేవలు అందించడంతోపాటు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించే బృహత్తర కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సామాన్యులకు కూడా నిర్లక్ష్యం లేకుండా వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకునే సౌలభ్యం ఏర్పాడుతోందన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్క ర్‌రెడ్డి, రాజీవ్‌కాలనీ సర్పంచు ఆశాబి, ఎంటిసి సంధ్య, కార్పొరే టర్లు నాగముని, సుమ తి, రూరల్ కన్వీనర్ హుస్సేన్‌తో పాటు పలువురు వైసీపీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.



చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

## .రైతాంగ సమస్యలను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం
### - కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కుమార్‌స్వామి

అనంతపురం సిటీ, నవంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో రైతాంగం ఎ దుర్కొంటున్న సమస్యలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కుమార్‌స్వామి పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన బుధవారం నగరంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు సమస్యలతో ఆత్మ హత్యలు చేసుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేద ్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలను కూడా వారికి అందించడం లేదని విమర్శించారు. జిల్లాలోని నీటి ప్రాజెక్టుల ను పట్టించుకోవడంలో గాలికి వదిలేశారని ఆరోపించారు. రైతాంగ సమస్యలపై బిజెపి కిసాన్ మోర్చ పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరిం చారు. విలేకరుల సమావేవంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, కిసా న్‌మోర్చ జోనల్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, నాయకులు కొనకొండ్ల రాజేష్, సోమయ్య, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతూ.. కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కుమార్‌స్వామి

## ఎమ్మెల్యే చేతులమీదుగా నూతన తారు రోడ్డు ప్రారంభం

నంబులపూలకుంట, నవంబర్ 15, ప్రభాతవార్త:

నంబులపూలకుంట మండ లంలో నేడు పలు చోట్ల నూతన ంగా నిర్మించిన తారు రోడ్డు ప్రారం భత్సోవానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారం భోత్సవం నిర్వహించడం జరిగింది. ఇం దులో బాగంగా మండల పరిధి లోని పరిధిలోని దని యాని చెరువు నుండి గౌకనపల్లి వరకు నూతనంగా నిర్మించిన తారురోడ్డు ప్రారంభోత్సవానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిది: గా హాజరై ప్రారంభించడం జరుగుతుంది. కావున ఎంపిపిలు, జెడ్పిటిసిలు, జెడ్పిట ీసిలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్ప చ్‌లు, మండల కన్వీనర్లు, జెసిఎస్ మండల ఇన్‌చా ర్జులు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, సోషియల్ మీడి యా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజ ర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, కన్వీనర్‌లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా ఎమ్మెలే కార్యాలయం నుండి బుధవారం ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది.



ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి

## ఇళ్ల నిర్మాణ లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి
### - వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 15 ప్రభాతవార్త

లబ్దిదారులకు కేటాయించిన ఇళ్ల నిర్మాణ లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి హౌసింగ్‌పై ఆర్డీఓలు, నియోజకవర్గం మండల ప్రత్యేక అధికారులు, తహశీ ల్దార్‌లు, మున్సి పల్ కమీషనర్లు, ఎంపిడిఒలు, లేఅవుట్ ప్రత్యేక అధికారులు, డివిహె చ్‌లు, డిఇఇలు, ఎఇలు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్లు, వార్డు అమినిటి సెక్రటరీలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా 31,336 ఇళ్ల నిర్మా ణాలు పూర్తి చేయాల్సింది వుండగా ఇప్పటి వరకు 7,511 నిర్మాణాలు పూర్తి కావడం జరిగిందని మిగిలిన ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశం చాం ు. మండల ప్రత్యేక అధికారులు గురువారం రోజు మండలా ల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటి సెక్రటరీలు, హౌసింగ్ అధికారులు, సిబ్బందితో సమా వేశాన్ని ఏర్పాటు చేసుకుని బేస్‌మట్టం స్థాయిలో వున్న లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి ఇళ్ల నిర్మాణం చేపట్టేలా అవగాహన కల్పించాలన్నారు. బేస్‌మట్టం స్థాయిలో వున్న ప్రతి ఒక్క లబ్దిదారుల ఇంటింటికి తప్పనిసరిగా వెళ్లాలని, నెలకొన్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని నివృత్తి చేసి ఇళ్ల నిర్మాణంలో పురోగతి వచ్చేలా చూడాలన్నారు. ఆయా మండలాల పరిధిలో వచ్చే సోమవారం లోగా కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వుండరాదన్నారు. నవంబర్ నెలాఖరు నాటికి ఆర్‌ఎల్, ఆర్‌సి స్థాయిలో 7,070 ఇళ్ల నిర్మాణాలు పూర్తి_ చేమయాలని లక్ష్యంగా కేటాయించగా ఇప్పటి వరకు 2,158 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడం జరి గిందని, మిగిలిన 4,913 నిర్మాణాలను నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు.

## జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి

మొదటిపేజి తరవాయి... ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు, డీఈఓ నాగరాజు, డీఎంహెచ్ఓ డాక్టర్ దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సేరేంద్ర, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ ఓబుల్‌రెడ్డి, డీఎల్‌డీఓ ఓబులమ్మ, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రూప్లానాయక్, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి, మార్కెటింగ్ ఏడీ చౌదరి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, వికలాంగుల సంక్షేమశాఖ ఏడీ రసూల్, స్పందన తహశీల్దార్ వాణిశ్రీ, కేఆర్‌సీ తహశీల్దార్ మారుతి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రమణ్యం, తహశీల్దార్ అనీల్‌కుమార్, ఎంపీడీఓ విజయలలిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### 26 నుంచి 60 రోజులపాటు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర :

వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు సంబంధించి జిల్లాలో ఈనెల 26వ తేదీ నుంచి జనవరి 26 వరకు 60 రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ బి.గౌతమి సూచించారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హెల్త్, ఎస్డీజీ పారామీటర్స్, ఎల్పీజీ సర్వీసులు, రేషన్, తాగునీరు, హౌసింగ్, గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఇనూ ్రరెన్స్ పథకాలు, జల్ జీవన్ మిషన్ తదితర అన్ని రకాల కార్యక్రమాలు, పథకాలపై విస్తృతంగా ప్రారంచేసి అవగాహన కల్పించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ది కలిగి ంచాలని, ఈ కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈనెల 26 నుంచి రోజుకు రెండు గ్రామాల్లో ఈ కార్యక్ర మం నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులు ఇందులో భాగస్వాములు కావాలన్నా రు. పథకాలపై పాఠశాలస్థాయిలో పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పా టు చేయాలని అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహించాల న్నారు.



హాజరైన వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు

## నకిలీ మందులు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించం..!

మొదటిపేజి తరవాయి... విలువచేసే, మంజునాథ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణంలో 80,130 రూపాయలు విలువచేసే పురుగుల మందులు, ఎరువుల విక్రయాలను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల మండల వ్యవసాయాధికారి తనిఖీలో నకిలీ పురుగుల మందులు పట్టుబడిన వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణానికి వెళ్లి అక్కడ దాని యజమాని లేకపోవడంతో సిబ్బందికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. మీలాంటి వారివల్ల నిజాయితీగా వ్యాపారం చేసేవారు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ విలేఖరులతో మాట్లాడుతూ ఇదివరకే వెంకటేశ్వర దుకాణంలో గుర్తించిన 1.7 లక్షలు విలువచేసే వరి పైరుపై కొట్టే నకిలీ పురుగుల మందును గుర్తించి సీజ్ చేసి దుకాణం యజమానికి సంజాయిషీ ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు. వ్యాపారులు నకిలీ పురుగల మందులు, ఎరువులు విక్రయాలు జరుపుతూ పట్టుబడితే ఉపేక్షించేది లేదన్నారు. నిబంధనల మేరకు వారిపై చర్యలు తీసుకుంటామని నకిలీలకు చెక్ పెట్టేందుకు రైతులు కూడా ముందుకు వచ్చి పిర్యాదు చేయాల్సి ఉందన్నారు. కాగా జేడీఏ తనిఖీల సందర్భంగా పలు దుకాణాలు మూతబడటం విశేషం. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఏడీఏ పద్మజ, ఏఓ శుభకర్ సిబ్బంది ఉన్నారు.